# పునస్సమాగమము.

పురువాడ నారాయణమూర్తి గారు,

(సారస్వత మిత్రమండలి.)

[ముక్కు తిమ్మన "పారిజాతాపహరణము" వ్రాసి శ్రీ కృష్ణదేవరాయల కంకితమీయ వలసిన యోగ్యతమేల కలిగినదో చదువరుల కెఱిఁగించుటే యీకథవలన మా యాశయము.]

...................వామపాదంబునం
దొలగంద్రోచె లతాంగి...............

× × × ×

అన్నపూర్ణాదేవి అంతఃపురంలో నిరీక్షిస్తూంటుంది. రాయలు రాణీ శయనాగారము ప్రవేశిస్తాడు. నిద్రాముద్రితయైన దేవి నిద్రాభంగ మొనరింప వెఱచి ఆమె పాదాలు ముద్దాడుతాడు. ఇంతలో నామె పాదస్పర్శచే రత్నమకుటం జారి భూమిపై బడుతుంది. రాయలాగ్రహావేశుఁడై నిజభవనానికి నిర్గమిస్తాడు. రత్నమకుటపతన శబ్దం అన్నపూర్ణ నొక్కసారిగా మేల్కొలుపుతుంది. ఏమి ఘటించినదీ తెలియదామెకు. రాయలు క్షమ నాశించింది కాని అతఁడెన్నో కక్ష్యాంతరాలు దాటి వెళ్లిపోతున్నాడు.

× × × ×



"రత్నమకుట పతనమీ రాజ్యనాశ సూచనా ?"

యలు నిజమందిరంలో సోఫాయందాసీనుఁడై దీర్ఘాలోచనపరవశుఁడైనాడు. అతని నేత్రాలు నిప్పులు గ్రక్కుతున్నై. శరీరమాపాదమస్తకం కంపిస్తోంది. అతని కెఱిఁగింపకే అతని హస్తాలు ఒఱయందున్న ఖడ్గాన్ని ఝళిపింప చేస్తున్నై. మాటిమాటికి రాయలువదనం చూడ్డానికతి భయంకరంగా కన్పడుతూంది. కొండవీడు దుర్గాన్ని ముట్టడించేటపుడు గాని, ఉదయగిరి దుర్గము స్వాధీనము చేసుకొనుసమయాన్ని గాని రాయలింతగా వీరావేశుఁడు కాలేదు. కుల్బర్గా ముట్టడిసమయాన్నింతగా యాగ్రహావేశుఁడు కాలేదు. అరినివహంబుల ఛేదించు సమయాన్ని కూడ రాయలింతగా యాందోళన చెందలేదు. కాని నేటి రత్నమకుట పతన యశుభసూచికము—.

(రాయలు తిమ్మరుసు నుద్దేశించి తనలో)

"అప్పాజీ! భవదీయ ఆత్మకు సర్వేశ్వరుఁడు శాంతి ననుగ్రహించుగాక. చనిపోయి నీవేలోకాన్నున్నావో నీ వాక్కులిపుడు జ్ఞప్తికి వస్తున్నై. అవి వట్టివాక్కులు కావు. ప్రతి యక్షరము శిలాక్షరమే నీనోటినుండి వెడలినది. నే కిరుతర్వివాహ మాడుట వలదనినావు. నీమాట ద్రోసిపుచ్చితిని. ఆర్యుల నుడుల నాలకింపని వాడు తగిన

కాన్తి రేమైనది. ఇంకీకన్న నేమికావలయు ?

తెలిసో — తెలియకో — తెలియకేమి! తప్పక తెలియును. తెలిసి చేసిన పనియేయిది. అన్నపూర్ణ యీనాటికి నా— రాణియైన్న, తండ్రియైన బలభద్రరాయలు యిప్పటికిని బల వద్విరోధి కాదా! వివాహమునకు భద్రరాయలే నిశ్చయిం చినను, నాటిరాత్రి కాళికాలయములో నన్నంతమొందింప జేయడానికి యత్నించలేదా! నాడు — పునస్సంధాన ముహూర్త సమయాన — తనదాసీపుత్రిక నన్నపూర్ణ వేసము వైచి నన్ను మోసగించడానికి యత్నించలేదా! ఎన్ని విధాల యాలోచించినా అన్నపూర్ణ యీవిషయమున తెలిసియే ద్రోహము చేసినట్లూహింప వలసి యున్నది.

స్త్రీ — స్త్రీలకెవరు ప్రాముఖ్యత కల్పించారు ? అట్టి ప్రాముఖ్యత, యోగ్యత్వము గల్పించిన పురుషులనే స్త్రీ లకబళించజూచుటా ! ఘోరము. భావుల వాక్యమై ఋషులు చక్కారస్తూతపూసిన విషంగాక అన్యమేమైన నున్నదా ? సతులచేతులు చిక్కిన సంకెళ్లలాంటివి పురుషహస్తాలకి. అంగనలు మేకవన్నె పులులంటే — అబద్ధమేమున్నది దాని యందు. మృత్యు యొకేసారి మనుజుని కబళిస్తుందిగాని స్త్రీ మాటిమాటికి పురుషుని నమలిమ్రింగుతుంది. ఛీ! విషపూరిత హృదయాలు !! ఆమె ప్రణయము నిజమని భావించాను గాని ప్రళయమని యూహింపలేదుకదా !

విరోధి సుతయైన నాగాక ! రత్నమకుటముతోడ నా హాస్యము ! సామ్రాజ్యలక్ష్మి — విజయనగర మహాసామ్రాజ్య లక్ష్మి కాలవాలమైన రత్నమకుటముతోడనా సయ్యాటలు !! ఓ విజయనగరసామ్రాజ్యలక్ష్మి ! నేటికి నీకట్టి యశుభకాల దశ మాపాదించినది. ముమ్ముందు నీకట్టి దుర్గతి కలుగ నున్నదో ! అపాత్రుడను. నన్నేల నాశ్రయించితివి తల్లీ !

ఇంతటితో విజయనగర మహాసామ్రాజ్యము — ఆసేతు హిమాచలపర్యంత మావిర్భవించిన విజయనగరమహాసామ్రా జ్యము — దిగంతయశస్సునార్జించుకొన్న మహాసామ్రాజ్యము విచ్ఛిన్నమై నశించవలసినదేనా ? విశాలవిశ్వంలో నఖండ యశస్సు గడించి నేటిచక్రవర్తియని యెల్లరిచే ననిపించు కొని నేటికి యొకానొక స్త్రీపాద — ఎంతయగౌరవము. ఎంతయాశోభంగము !

భూభర్త నేగాక విశేషించి తనభర్త నే. దైవసమాను లగు భర్తలతో స్త్రీలు సయ్యాటలాడవలసిన తీరిదియేనా ? నేటియుదంత మెఱుఁగినచో ప్రజలు పూర్వప్రకీర్తిని నన్ను గౌరవిస్తారా ? అష్టదిగ్గజాలు ఆదరిస్తారా ? గ్గాలు భయపడుతవా ? రత్నమకుటానికి కళంకమాపాదిం చిన — ఛీ, ఛీ ఒసరింపజాల. ఆత్మాభిగౌరవకారణాన్యము. స్త్రీ హత్యాపాతకుడన్న పేరు శ్రీకృష్ణదేవరాయల రాజ్యాంతం నిలిచిపోతుంది. ఒసలింపజాల! అన్నపూర్ణముఖం వీక్షించ కూడదు."

× × × ×

అన్నపూర్ణ ఆవేదన కంతంలేదు నాటి తప్పులేకుంది రాయలావిధంగా తన్ను పూర్తిగా త్యజించడానికి. ఆమె పవిత్రహృదయమెంతగా పరితపించినదీ వ్రాయడానికే దుర్ఘటం. రాణివాసపు స్త్రీలలోకెల్ల మిక్కుటంగా ప్రే మిస్తుండిరాయల్ని ఆమె. అరదండంటే యమితమైన పూజ్య భావమూ గౌరవమునూ. అట్టివిషయంలో ఆమె రాయల నిరాదరణ తృణీకరణము లేవిధంగా భరించి సహించ గలదు.

" ప్రభూ ! నేచేసినతప్పు యిదియని యెఱింగించి నన్ను బహిష్కరించకూడదూ ! ఏవిధంగా మిమ్మల్ని ప్రే మించేది నాయంతరాత్మకి సర్వేశ్వరునికి తెలియదా ! అట్టి పరిస్థితులలో నేరారోపణలేనిదే యిట్టి దారుణశిక్ష విధించ డం మీవంటివారికి — ధర్తలు — విజయనగర సామ్రాట్టులు — న్యాయాన్యాయవివక్షణ జ్ఞానసంపన్నులు — నేను అబలను అంతను అజ్ఞానను — చెప్పవలసినదేమున్నది. పాణిగ్రహణ మహోత్సవ సమయాన్ని కాళీగుడిలో మిమ్మంతమొందిం చుటకు మీకెఱింగించి మీప్రాణరక్షణభారం వహించ లేదా నేను. ఆనాటి — రాత్రి బలభద్రరాయలు కృత్రి మోద్దేశం మీకెఱిగించి మీదరి నిలువబడలేదా ? అన్నీ యిపుడే విస్మరించారా దేవా ! ఇక నేను జీవించడ మెవరి కోసం ! ఏవిధంగా యీదుర్భరమైన కఠినజీవితాన్నంగీక రించి తనువునిలుపుకోను ! కవోష్ణబాష్పాలు కండ్లనుంచి వరదలై ప్రవహిస్తాంటే కఠినశిలలుకూడ కఱుగునే. మీ హృదయాన్ని నాశోకం దహించడం లేదా ! ప్రభూ ! నాడు బలభద్రపట్నం వనవాటికయందు నన్ను మ్లేచ్ఛుల బారినుండి రక్షించి నాయాదరణపొందుతూ ఆసమయాన్ని మీరు వచించిన వాక్యాలు జ్ఞప్తియందున్నవా. ఆసుఖది నాలు — అవి తలుచుకుంటే ప్రస్తుత దీనావస్థలో దుఃఖం పొంగి పొరలుతుంది. అవి విస్మరిస్తాను. పురుషులెంత కఠి నులు ! ఘూసారథం పూర్తిగా నమ్మకించి ప్రియురాము పూవుకంటె మెత్తదింప వలసినదేనా ! పు[illegible] యెంత హీనమైనది. శరీరమా — వజ్రకాఠిన్యమో — ఆహృదయాలు

158

దారుణ హృదయాలు !!

ప్రభూ. మీ సౌఖ్యమే నేకాంక్షించాను. మీకు సౌఖ్యం గావుండేవిధం అవలంబించడం నాకు సుఖం. మీ సుఖమే నాసుఖం. మీకు దుఃఖం కలిగించే కార్యం నేనెన్నఁడూ చేయను. మీరు నన్ను పరిత్యజించారు. నేను జీవితపరిత్యాగాని కంగీకరించి, ఆత్మహత్యా మహాదోషానికి నేనంజలి యొగ్గజాలను. నేను మీ మహాదర్శనం లేనిచో మీ దివ్య భవనాలలో నివసించడానికి మనస్కరించకుండా వున్నది. మీ రాజప్రాసాదాలతో గాని మీ మణిమయభూషణాదులతో గాని నాకెంతమాత్రం నిమిత్తం లేదు."

అన్నపూర్ణాదేవి హృదయశ్రావాల కప్పట్టున యంతము లేకపోయినవి. ఆమె సాధారణపు స్త్రీవేషం ధరించినది. భర్తృభాయకి నమస్కరించినది. శిరసున దాల్చింకొకసారి యాతని పాదరక్షలను. కేల్మోడ్చింది. ఆసమయాన్ని ఆమె నేత్రాలనుండి యొకటి రెండశ్రుబిందువులు పడడం యా కాళరాత్రి వీక్షించింది తన కాటుక కన్నులతో. ఆమె రాజప్రాసాదం విడిచింది ఆయర్ధరాత్రిసమయాన్ని. ఆమెనను సరించినది రాధాముఖ ఆమె యనుంగు చెచ్చెలి

× × × ×

నాటినుంచీ—రత్నమకుట పతనమైనప్పటి నుంచీ—రాయలు అన్నపూర్ణ మందిరానికెళ్లడం మానేశాడు. ఆమె విషయం-ఆమె స్థితి-ఆమె యునికి-యెఱుంగ ప్రయత్నించ నేలేదాతఁడు. పూర్తిగా విస్మరించాడామెను.

కాని రాయలు పూర్తిగా క్రొత్తజన్మ మెత్తాడనే చెప్పాలి. పూర్వపు పండితగోష్ఠి యిప్పుడే కాంతవాసంగా పరిణమించింది. మందహాసవీచికలు నిత్యము నటించు యధరాలుగల వదనం-భీభత్సమైపోయింది. సైన్యపరీక్ష శూన్యమయింది. క్రొత్త రాజ్యాలు జయించడం, విరోధుల్ని పాతమార్చడం ఆయుద్దేశాలే అస్తమించినై రాయలు హృదయంలోంచి. నిర్మల హృదయం - హృదయసంక్షోభమైనది. తానతి భక్తితో గౌరవించి యాదరించి నిత్యము ప్రణామము సేయు రత్నమకుటము-తనయుచ్ఛ్రయానికి కారణభూతము-పవిత్రము-పూజ్యము - లక్ష్మీసమన్వితమగు రత్నమకుటానికి స్త్రీపాదతాడన కళంకము—.

ఈ విపరీత పరిణామానికి కారణం మంత్రులకుగాని సేనాధిపతులకుగాని, రాణీ చిన్నమ్మాదేవికిగాని మరెవ్వరికిని యూహింప నలవిగాకపోయినది. అనుంగు సోదరుఁడైన అచ్యుతరాయలు శ్రీకృష్ణదేవరాయల్ని తరచి తరచి యడిగాడు తన దీనావస్థకి కారణం సోదరశ్రీమకాడ అని మసాన్ని వర్తించి దీకారు. అచ్యుతరాయలు హతాశుఁడై పోయాడు.

దసరాదినాలు వచ్చినైయింతలో. రాయలు రత్నమకుటాన్ని భక్తితో పూజించాడు. దైవారాధనలు—బ్రాహ్మణారాధనలూ నిత్యమూసాగింపబడినై. సువర్ణదానానికి అన్నదానానికి అంతం లేకపోయింది ఆపదిరోజులున్నూ.

రాయలు మనసు శాంతించింది. రోజులు గతించినై. నెలలు కావచ్చినై. రాయలానిషయమే—రత్నమకుటపతన ఘటనాన్ని—విస్మరించాడు విమలచారిత్రయైన అన్నపూర్ణతో బాటు.

× × × ×

పితృభక్తి—పూజ్యభావం అధికం అన్నపూర్ణకి ముక్కుతిమ్మనయందు ఆమెకష్టా లటువంటివారువిని సహాయపడకపోతే మరి ఆదరించువారెవరు ? ఆమె దుర్భరజీవిత మాతనికి వినిపిస్తే! వినిపించాలనే నిశ్చయించినదామె.

విద్యానగర, సాంద్రారణ్యభవనాని కాహ్వానింపబడ్డాడు కవి—తిమ్మన. ఎదురేగి నమస్కరించినది అన్నపూర్ణాదేవి. విభ్రాంతుఁడైపోయాడు తిమ్మన దామె యేకాంతవాస జీవితానికి ప్రకృత దీనావస్థకి

" ఆశీర్వచనాలు మహారాణీవారికి " అన్నాడు తిమ్మన కవి.

" రక్షించాలి. ఆపదలోవున్నా తండ్రీ " అన్నది అన్నపూర్ణా కండ్లనీరు గ్రుక్కుతూ.

" అమ్మా! ఆసర్వేశ్వరుఁడే నిన్ను నన్ను రక్షించాలి. రక్షణభారం సర్వేశ్వరుని హస్తాలలోగాక మానవమాత్రునిలో నేమున్నది. అతనికృపచేతనే కష్టాలు సుఖాలుగా మారుతై. ఆపద లంతరిస్తై."

" అందులకు తగినకృషివలదా మహాత్మా! "

" ఆపద కారణము—? "

" నేను నిదురిస్తున్నాను. ప్రభువులు నాపాదాలు ముద్దాడినారు. అనిదురలో అప్రయత్నంగా నాపాదాలు రత్నమకుటాన్ని స్పృశించినై. అది పతనమైనది. అతఁడాగ్రహోపేతుఁడై నన్ను వీక్షించడం మానేశాడు. నిదురలోచేసిన నేరమిది. ముగ్ధను. అందులకేయే కాంతవాస మాహ్వానించుకొన్నాను యీ నాజీవితము మీఁద."

" నిదురలో ఘటించిన విషయానికింత రాద్ధాంతసిద్ధాంతాలా ? "

" కవిశేఖరా ! ఏమాలోచించినారు ? "

"మీ యిరువురి సమాగమము చేయుట బాధ్యత నాది. నను విశ్వసించు."

అన్నపూర్ణదరి సెలవుతీసుకొని ఆలోచనా పరవశుడైన ముక్కు తిమ్మనభవన బహిఃప్రాంగణమునకు నిష్క్రమించాడు.

"సవతియగు రుక్మిణికి పారిజాతపుష్ప మర్పించినాడను యీర్ష్యచే సత్యభామ శ్రీకృష్ణుని యెరిగియే వామపాదముతో శిరసుపై తన్న లేదా? అంతకన్న ఘోరమగు నేరమా యిది??

కవితిమ్మన యాలోచనా పర్యవసానమిది.

× × × ×

శ్రీకృష్ణదేవరాయలు న్యాయవేదిక నలంకరించాడు. సామంతరాజులు, మంత్రులు, కవులు వారివారిస్థానా లలంకరించారు.

ఒక రజకుడు న్యాయస్థానమంటపదరిని నిలువబడ్డాడు ఆతనివిషయ మెఱుక చెప్పుకొనవలసినదిగా యాజ్ఞాపింపబడెను.

"మెబూ! సందేళ పనిపూర్తిచేసుకొని యింటికెళ్లి తలుపు పిలిశేను. మాయింటిది తలుపుతీసి కర్రితో కొట్టడం ప్రారంభించినాది. మారాజులు! యీవిసయం తమురుశెద్దగా నాలించి తగినశిచ్చ యిడించాలిదానికి."

'సరే, నీవు వెళ్లు!—రాయలు.

ఇంతలో రజకునిభార్య పిలువనంపబడింది.

'నీభర్తను నీవు కొట్టితివటగాదా'—రాయలు.

"కొట్టక ముద్దెత్తారేటి మారాజా! పిలిశనోడు సయ్యంగా పిలాలా? ఈడి యేలాకోలం నాదగ్గిరేంటి ఆడదాన్ని కదా. పేరెట్టి గట్టిగా పిలకూడదూ! దొంగోయేరో నాకేం తెలుద్ది మాప్పెబూ! నేకొట్టినమాటసత్తెం. మాయింటోయనని తెలీకనేసినాను. తెలిత్తే ఆపనిచేత్తానా? యేలినోరు కరుణించాలి."

"సరే. వెళ్లు"—రాయలు.

రాయలుహృదయంలో అనేక ఆలోచనలు విజృంభించి నురల పతనమొందుతున్నై సముద్రకెరటాల్లాగ.

రజకునిస్థానంలో తాను—రజకునిభార్యస్థానంలో అన్నపూర్ణాదేవి—వారియుదంతము తనతో పోల్చి చూచుకొన్నడో!

రజకునిభార్యకేశిక్ష విధించాలి? శిక్షార్హురాలా? క్షమార్హురాలా!

ఆమె భర్తయని తెలియకచేసిననేరం. తెలిస్తేచేస్తుందా?

"తెలిత్తే ఆపనిచేత్తానా? యేలినోరు కరుణించాలి."

అనే రజకునిభార్యవాక్యాలు ప్రతిధ్వనిస్తూనే వున్నా యాతనిచెవుల్లో.

అన్నపూర్ణ నిద్రావస్థలో యొనర్చిన నేరమిది. బహుశా యెఱుగకయే తాను—. అట్లయిన తానుకూడ "నిదురలో చేసిననేరం—ప్రభువులు కరుణించాలి" అని నిత్యం సర్వేశ్వరుని ప్రార్థిస్తూయుంటుంది కాబోలు!

* * * *

"అన్నపూర్ణ—అన్నపూర్ణ—అన్నపూర్ణ" శ్రీకృష్ణదేవరాయలు అంతఃపురానికి వెళ్లి ప్రశ్నించా డామెవిషయమై. ఆతని హతాశుణ్ణిగా చేసింది వారి ప్రత్యుత్తరం. చకితుడైపోయా డామెపట్ల రసికి.

విద్యాజ్ఞానము—యుద్ధకౌశలము—రాజనీతినిపుణత—భర్తృప్రేమ—సహజసౌందర్యం—ఆమె కవరసాటి అన్నపూర్ణ అంతఃపురానికిజ్యోతి. ఆజ్యోతి అంతఃపురంనుంచి అదృశ్యమైపోయింది. అన్నపూర్ణ పూర్వమెంత విస్మరణీయమో ఇపుడంత స్మరణీయము రాయలికి.

రాయలు పశ్చాత్తాపానికి యొడ్డుదరులులేవు. ఆతని హృదయతాపాని కంతంలేదు. అకారణంగా అన్నపూర్ణను బాధించినందులకు. పరితపిస్తేనే. చేయిక్కి చురకరగిలివాక అదు పట్టుగుంటేనేం, పట్టుకోకపోతేనేం.

* * * *

మృగక్రీడావినోదుడైన రాయలు కవితిమ్మనతోడను కొలది పరివారముతోడను విద్యానగరసాంద్రారణ్యాని కెళ్లాడు. తన్నుజూచి పలాయనమాత్ర మారంభించిన యొక యాదుసింహమును వెంటాడినాడు రాయలు. కవితిమ్మనయు ననుసరించాడాతని. పరివారము వెనుకబడినది. సింహము రాయలపై లంఘించినది. ద్వంద్వయుద్ధము ప్రారంభమైనది. కొలదిసేపటిలో సింహము చంపబడినది. ఆద్వంద్వయుద్ధములో రాయలికి కొలదిగాయాలు తగిలినై.

కవితిమ్మన కృష్ణదేవరాయల్ని సమీపాన్నేయున్న భవనానికి తీసుకెళ్లినాడు. రాయలు ప్రశ్నించాడాభవనాధికారి విషయమై కవిని. తానెఱుగనని సమాధానంచెప్పాడు. రాయలు గాయాలికి కట్లుకట్టబడినై, భవనపరిచారిక లాతనినేవ మన్నివిధముల సలుపుచున్నారు.

సంధ్యారుణ కాంతులాకసాన్ని అలముకొనినై. పక్షిసంతానాలు తమతమ నిలయాలకు చేరుకొనుచున్నై ఆది అరణ్యమధ్యం. మృగఘోషలు చెలరేగి దశదిశలు మిన్నుమిట్టుతు

న్నై. ఆనాఁడు పౌర్ణమి. పాలకడలివలె గాన్పించుచున్నది సాంద్రారణ్యమన్నియెడల

రాయలు నిద్రాదేవికోలలకు చెవియొగ్గినాడు. అన్నపూర్ణ రాయలు శయ్యనలంకరించి యాతనిపాదాలొత్తుతూ కూర్చుంది. రాయలు మేల్గాంచినాడు. సమీపమందెవ్వరును లేరు. ఆతని యాశ్చర్యమునకంతమే లేదు.

భ్రాంతియా! నిక్కమా!! ఆనిముషాన్నే కవితిమ్మన రావింపబడ్డాడు. రాయలు కడచినయుదంత మెఱుకజెప్పాడు కవికి.

* * * *

మఱునాఁడుదయం. రాయలకించుక దేహస్వస్థత చేకూరినది. కవితిమ్మన యాతనిప్రక్కనే యాసీనుఁడైనాడు.

రాయలు—"ఏదైన గ్రంథపఠన మొనర్చినయెడల—"

కవితిమ్మన—ఈమధ్యనే "పారిజాతాపహరణం" రచించాను. ప్రభువులు సావధానంగా నాలించేయెడల—"

రాయలు—"ఏదీ గ్రంథమధ్యస్థాన నొకపద్యముఁజదువుడు."

తిమ్మన—

"జలజాతాసనవాసవాది సురపూజాభాజనంబై తన
ర్చులతాంతాయుధు కన్నతండ్రి శిరముచ్చో వామపాదంబునం
దొలఁగం ద్రోచె లతాంగి యట్లయగు నాథుల్నేరముల్సేయఁ బే
రలుకం జెందిన యట్టికాంతలుచిత వ్యాపారముల్నేర్తురే."

విస్మితుఁడైపోయాడు రాయలు పద్యాన్నాలించగనే. మరల హృదయసంక్షోభం. "రజకుని కథాకల్పనాకారకులు మీరేనా ?"

కవి ప్రత్యుత్తరమీయలేదు.

రాయలు—"కవిశేఖరా! రత్నమకుటపతన యశుభసూచకాన్నిగూర్చి తలపోయుచుంటినేకాని అన్నపూర్ణనేరం విషయంలో తగినరీతి నాలోచింపకయే యామె నెన్నియో యిక్కట్ల పాల్జేసితిని. దారుణశిక్ష విధించాను అన్నపూర్ణకు క్రోధావేశంచేత. ధూర్తుడను. ననుమన్నింపవలెను. రజకుని కథాకల్పన—పారిజాతాపహరణ రచనము—ఇవి నాకొరకే నాతప్పు నెఱుకపరచుటకే నిర్దేశింపబడినవి. ఇక నామెను వీక్షించవలసినచో—" రాయలుమాట తడబడినది. కంఠము రుద్ధమైనది. వాక్కు అరికట్టబడినది. ఒక్కసారిగా యశ్రుపూరితములైన వాతని నేత్రాలు. "ఆమెలేనిదే నేను జీవింపజాలను. నాకీరాజచిహ్నములనవసరము. విరాగినయ్యెద." రాయలు ఱొమ్మునుంచి ఖడ్గంతీసి క్రిందపాఱవేయుటకు సంసిద్ధుఁడైనాడు కాని యాతనిహస్త మదిమిపట్టుకొనబడినది. రాయలు వెనుదిరిగిజూచినాడు. స్తంభితుడైపోయాడు. కృశించి శల్యావశిష్టురాలైన యామె అన్నపూర్ణగాక మఱెవరు ? అన్నపూర్ణ రాయలు పాదాలకి నమస్కరించింది, రాయలామెను లేవనెత్తి ముద్దాడినాడు.

"ఈపారిజాతాపహరణం మీయిరువురి పునస్సమాగమానికి అంకితం" అన్నాడు కవి ఆనందబాష్పాలు విడుస్తూ.

* * * *

రత్నమకుటపతన యశుభసూచకము నిజమైనది బలభద్రరాయలు గోల్కొండ బీజపూరు సుల్తానులతో నేకీభవించి తనపై దండెత్తనున్నాడనేవార్త శ్రీకృష్ణదేవరాయలకు నివేదింపబడినది.

"విధికృతం—జరుగనున్నది జరుగకమానదు. ఏనాఁడు రత్నమకుటము భూపతనమైనదో ఆనాటినుంచియే యిటువంటిది నెదుర్కొన సంసిద్ధుఁడనైయున్నాను. భగవదేచ్ఛ" అనుచూ కేలోడ్చినాడు శ్రీకృష్ణదేవరాయలు.

* * * *

# త్రాగుబోతుకు జాలిలేదా?

పుల్లాభొట్ల సూర్యనారాయణశాస్త్రి.

త్రాగుబోతుకు జాలిలేదా? అంటే, త్రాగుబోతుకు జాలేమిటంటారు కాని నిజమాలోచిస్తే, ప్రతిమానవునికి ఉండే ఫీలింగ్సన్నీ త్రాగుబోతుకూ ఉంటాయి. త్రాగినప్పుడు మాత్రం వళ్లు తెలియక కొన్ని క్రూరపు పనులు చేస్తాడు. ఇల్లాంటి దుర్మార్గపుపనులు చేయుటచే మనమంతా చులాగ్గా త్రాగుబోతు కఠినుడు, క్రూరుడు అంటాము. మనం అనడంలోను అర్థం లేకపోలేదు. అతడు చేసేపనులకి కారణం లేకపోలేదు. అన్నిటికీ అసలు కారణం త్రాగుడే, నిత్య